## క్లుప్తంగా

### రెడ్‌క్రాస్ నూతన కార్యవర్గానికి సన్మానం



కార్యవర్గాన్ని సన్మానిస్తున్న రెడ్డి సంఘం నాయకులు

మోత్కూరు : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డిని, డైరెక్టర్లు కె.ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఎస్.చారి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డిలను సోమవారం పలు సంస్థలు, ఉద్యోగ సంఘాలు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ కె.సోంమల్లు, అనిత, ఇంద్రజ్యోతి, శైలజ, జానకమ్మ, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, రాంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్, పైలెట్ సోమేష్, కరుణాకర్, రెడ్డి, లింగాల జైపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, చంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, సోమిరెడ్డి పాల్గొన్నారు.

### బాధ్యతలు స్వీకరణ



తహసీల్దార్ శోభన్‌బాబు

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట నూతన తహసీల్దార్‌గా బి.శోభన్ బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సెక్రటేరియట్‌లో విధులు నిర్వహిస్తున్న ఈయనను యాదగిరిగుట్ట తహసీల్దార్‌గా బదిలీ చేశారు. గతనెల 27న తహసీల్దార్ రామునాయక్ బదిలీ తర్వాత, ఆయన స్థానంలో శ్రీనివాసరాజు ఐదు రోజులు బాధ్యతలు తీసుకున్నాడు. ఆయన కూడా బదిలీపై వెళ్లడంతో కొత్తగా శోభన్‌బాబును నియమించారు.

### యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

చౌటుప్పల్ : యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సీఐ మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో సోమవారం ఆయాన్ష్ బార్గవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంతోష్‌కుమార్, వేణు, భానుప్రకాష్, భరత్, మురళి, రిజ్జు, మున్నా, శ్రీకాంత్‌రెడ్డి, శివ, సుధీర్, శ్రీకాంత్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

### కొనసాగుతున్న దీక్ష



దీక్షలో లప్పానాయక్ తండావాసులు

యాదగిరిగుట్ట రూరల్: బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న లప్పానాయక్ తండా వాసులు తమకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన దీక్ష సోమవారం కొనసాగింది. రిజర్వాయర్‌లో సర్వస్వం కోల్పోతున్న తమకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, భూములకు సంబంధించిన పరిహారం డబ్బులు, దాతర్‌పల్లి గ్రామంలో పునరావాసం కల్పించాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దీరావత్ బుజ్జి శంకర్, ఉపసర్పంచ్ మంక్యా నాయక్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.


### బ్రిడ్జి నిర్మించాలి



నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు, రుద్రవెల్లి గ్రామాల మధ్య ఉన్న మూసీనదిపై బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చింతల రామకృష్ణ, మండల అధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి బస్వయ్య, లింగస్వామి, బాల్‌నర్సింహ, శ్రీశైలం, నవీన్, శ్యామ్, చిన్న నవీన్, మధు, వినయ్, జగదీశ్ పాల్గొన్నారు.

### ఒడిశా కూలీలు స్వస్థలాలకు..



కూలీల వివరాలు సేకరిస్తున్న అధికారులు

రాజాపేట: మండలంలోని రఘునాథపురం గ్రామంలో ఓ ఇటుక బట్టీ వద్ద పనిచేస్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన కూలీలను అధికారులు సోమవారం తిరిగి వారి స్వస్థలానికి పంపిచారు. ఇటుక బట్టీల్లో పనిచేస్తున్నామని తమని మా స్వస్థలానికి పంపించాలని ట్విట్టర్ ద్వారా సమాచారం తెలుసుకున్న రెవెన్యూ, పోలీస్, లేబర్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని కార్మికులను విచారించారు. కాగా యజమానితో మాట్లాడి 46 మంది కార్మికులను వారి స్వస్థలమైన ఒడిశా ప్రాంతానికి పంపినట్లు రెవెన్యూ, పోలీస్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీని వాస్‌రెడ్డి, మాధురిరెడ్డి, రెవెన్యూ అధికారులు వెంకటర్‌రెడ్డి, ఆర్ఐ ప్రభుదాస్, లేబర్ అధికారులు పుష్పకుమార్, బాలు, రాజేష్ పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల కలేనా!

- భూదాన్‌పోచంపల్లిలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో ఉన్నత విద్యకు దూరమవుతున్న విద్యార్థులు
- అమలుకు నోచుకోని ప్రజాప్రతినిధులు, నాయకుల హామీలు



ఇంటర్ పరీక్ష రాసి వస్తున్న విద్యార్థులు (ఫైల్)

భూదాన్‌పోచంపల్లి : మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కలగానే మిగిలింది. మున్సిపల్ కేంద్రంలో డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారు. మండలంలో కేవలం ఇంటర్మీడియట్ వరకే ఉంది. డిగ్రీ చదవాలంటే హైదరాబాద్, భువనగిరి ప్రాంతాలకు వెళ్లలేక, సమయానికి బస్సుల ఇబ్బందుల వల్ల చాలా మంది విద్యార్థులు ఇంటర్మీడియట్‌తోనే చదువు ఆపేస్తున్నారు. డిగ్రీ చదవాలని ఉన్నా దూర ప్రయాణాలు చేయలేక చదువు మానేస్తున్నారు. చాలా సందర్భాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పోచంపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చారు. కానీ ఆ హామీలు అమలుకు నోచుకోవడం లేదని లేదని పలువురు వాపోతున్నారు.

**ఉన్నత విద్యకు దూరం..**

స్థానికంగా డిగ్రీ కళాశాల లేని కారణంగా ఉన్నత చదువుల కోసం విద్యార్థులంతా హైదరాబాద్‌కు వెళ్లాల్సిందే. ఆడ పిల్లలను హైదరాబాద్‌కు పంపించలేక కొందరు తల్లిదండ్రులు చదువును మధ్యలోనే మాన్పించేస్తున్నారు. అలాగే ఆర్థిక స్తోమత లేని మగ పిల్లలు స్థానికంగా ఏదో పనిలో చేరిపోతున్నారు. ఫలితంగా ప్రతిభ కల్గిన చాలా మంది పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారు. ఇలా ప్రతి ఏటా ఇంటర్ పాసైన వారిలో సగం మంది మాత్రమే ఉన్నత చదువులను చదువుకొంటున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పాలకులు శ్రద్ధ చూపకపోవడంతో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు నోచుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.

**619మంది ఇంటర్ విద్యార్థులు**

పట్టణ కేంద్ర పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు మోడల్‌స్కూల్, దేశ్‌ముఖి పరిధిలో బీసీ గురుకుల పాఠశాలలో కలిపి 619 మంది విద్యార్థులు ఈ ఏడాది ఇంటర్ ప్రథమ, సెకండ్ ఇయర్ పరీక్షలు రాశారు. ఇందులో 305 మంది ఇంటర్ సెకండ్ ఇయర్, 314 మంది ఫస్ట్ ఇయర్ విద్యార్థులున్నారు.

**డిగ్రీ చదవాలంటే హైదరాబాద్‌కు వెళ్లాలి**



స్థానిక మోడల్‌స్కూల్‌లో ఇంటర్ చదువుతున్నాను. ఇంటర్ పూర్తయిన తరువాత డిగ్రీ చదువుకోవడానికి హైదరాబాద్‌కు వెళ్లాలి. అంతదూరం వెళ్లడానికి ఆడపిల్లలకు చాలా ఇబ్బందిగా ఉంటుంది. తల్లిదండ్రులు కూడా దూరం అంటే పంపించరు. ప్రజాప్రతినిధులు స్పందించి ఇక్కడ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

– నందిని, బైపీసీ సెకండ్ ఇయర్ విద్యార్థిని, భూదాన్‌పోచంపల్లి

**డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి**



ప్రతి సంవత్సరం మండలానికి చెందిన 200 మంది విద్యార్థులు ఇంటర్ పాస్ అవుతున్నారు. డిగ్రీ చదవాలంటే హైదరాబాద్‌కు వెళ్లాల్సిందే. ఆర్థిక స్థోమత లేని పేద విద్యార్థులు, అమ్మాయిలు చదువును మధ్యలోనే మానేస్తున్నారు. డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చాం. ఇక్కడ అన్ని సౌకర్యాలతో కూడిన డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

– రావుల అనిల్, విద్యార్థి సంఘ నాయకుడు, భూదాన్‌పోచంపల్లి

## ఆయిల్‌పామ్ సాగు లాభదాయకం



మొక్క నాటుతున్న రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి

మోత్కూరు: రైతులు వరి, పత్తి పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టడం లాభాదాయకమని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామ జటంగి బావి శివారులో రైతు జటంగి ప్రశాంత్ వ్యవసాయ క్షేత్రంలో 3.5 ఎకరాలలో ఆయిల్‌పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయిల్‌పామ్ సాగుతో రైతులు ఆర్థికంగా ఎదిగేలా చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు శ్రీకారం చుట్టారన్నారు. పంటను ఆయిల్‌ఫెడ్ సంస్థనే నేరుగా కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో రైతు బంధు మండల కోఆర్డినేటర్ ఎ. సోంమల్లు, వెంకన్న, ప్రవీణ్, మమత, వేణు, నర్సయ్య, యాదిరెడ్డి, నరేందర్‌రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తీసుకోవాలి

మోటకొండూర్ : ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని ఎంపీపీ పైళ్ల ఇందిర, సీడీపీఓ చంద్రకళ అన్నారు. సోమవారం మండలంలోని చాడ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసనలు చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్ల ఎట్టమ్మ, ఐసీడీఎస్ సూపర్వైజర్ జ్యోతి, ఆరోగ్య వైద్యులు హారిక, ఏఎన్ఎం అరుణ, టీచర్ సుధారాణి, శ్రీధర్ పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రతిఒక్కరూ చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సీడీపీఓ శాగంటి శైలజ అన్నారు. సోమవారం రామన్నపేట అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వంటల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ సమీరా, సూపర్‌వైజర్స్ హేమలత, ధనమ్మ, నిర్మల, శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్లు లలిత, సువర్ణ, కవిత, లలిత, రేణుక, లలిత, జానకి, ఇందిర, అండాలు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని మెహర్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం సామూహిక సీమాంతాలు, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సిర్పంగి స్వాతి వెంకటేశ్, పంచాయతీకార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మంగ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, ఏఎన్ఎం అనురాధ, ఆశ కవిత, వీబీకే అండాలు, అంగన్‌వాడీ టీచర్ చంద్రకళ, మంగ, సబిత పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం): బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే అధిక నిధులు విడుదలై గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కూరెళ్లలో జరిగిన బీఆర్ఎస్ క్లస్టర్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలకు వద్దకు పాలన తేవాలని 10 జిల్లాలుగా ఉన్న తెలంగాణను 33 జిల్లాలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. తన సొంత నిధులతో మూడు నెలల నుంచి ఆత్మకూర్ ప్రాంతంలో 20 కిలోమీటర్ల పరిధి ఉన్న బునాదిగాని కాల్వ పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ ధరలు విపరీతంగా పెంచి పేదల నడ్డి విరిచారన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా గొల్ల కుర్మల సంఘం ఆధ్వర్యంలో గొంగిడి సునీతను గొంగళి కప్పి గొర్రె పిల్లను బహూకరించి సన్మానించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ యాదవ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, డీఎల్‌డీఏ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ మోతె సోమిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, రామనర్సయ్య, రైతు సమితి జిల్లా సభ్యులు కోరె భిక్షపతి, బీసు ధనలక్ష్మి, ఎంపీటీసీ యాస కవిత, సోలిపురం అరుణ, గడ్డమీది రమేష్ గౌడ్, నాయిని నర్సింహారెడ్డి, దొండ పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా గట్టు మైసమ్మ జాతర



బోనం ఎత్తుకుని వస్తున్న ప్రభుత్వ విప్ సునీత

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని శ్రీ గట్టు మైసమ్మ జాతరను సోమవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే గొంగిడి సునీత బోనం ఎత్తుకుని వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలు ప్రారంభం



చౌటుప్పల్ : పరీక్షా కేంద్రం బయట హాల్ టికెట్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు



భువనగిరి : పరీక్షా కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు

యాదగిరిగుట్ట: పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని యాదగిరిపల్లి జెడ్పీ పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. 428 మంది విద్యార్థులకు అంద రూ పరీక్షకు హాజరయ్యారని అధికారులు తెలిపారు.

భూదాన్‌పోచంపల్లి : పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రాలను తహసీల్దార్ వీరాబాయి తనిఖీచేశారు. జెడ్పీబాలుర ఉన్నత పాఠశాలలో 200 మంది, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 131 మంది, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 198 మంది హాజరయ్యారని ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి తెలిపారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో సోమవారం పదో తరగతది పరీక్షలు ప్రారంభమయ్యాయి. సర్వేల్ గురుకుల కేంద్రంలో 167 మంది, జెడ్పీ బాలుర పాఠశాలలో 170, జెడ్పీ బాలికల పాఠశాలలో 172 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని అధికారులు తెలిపారు.

బొమ్మలరామారం : మండలంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. 527 మంది విద్యార్థులకు అందరూ పరీక్షకు హాజరయ్యాని అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు.

వలిగొండ : మండలంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొత్తం 475మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా అందరూ పరీక్షకు హాజరయ్యారని ఎంఈఓ శ్రీధర్ తెలిపారు.

మోత్కూరు : మండలంలో మూడు పరీక్ష కేంద్రాల్లో సోమవారం పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 482 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా అందరూ ప రీక్షకు హాజరైనట్లు ఎంఈఓ ఏపూరి శ్రీధర్ తెలిపారు.

ఆత్మకూరు(ఎం): మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. 214 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 213 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఎంఈఓ శ్రీధర్ తెలిపారు. ఎస్ఐ గర్షకోట మధు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

బీబీనగర్: మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాల్లో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. 736మందికి అందరూ పరీక్షకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి పరిశీలించారు.

మోటకొండూర్: పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మండలంలోని ప్ర భుత్వ ఉన్నత పాఠశాలలో 150మంది విద్యార్థులు, మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో 108మంది విద్యార్థులు హాజరయ్యారు.

అడ్డగూడూరు : పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మండలంలో మొత్తం 215 విద్యార్థులకు అందరూ పరీక్షకు హాజరయ్యారని మండల విద్యాధికారి శ్రీధర్ తెలిపారు.

గుండాల : పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. 213 మంది విద్యార్థులకు గాను 212 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ శ్రీధర్ తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ఎంపీడీఓ జి.శ్రీనివాసులు తనిఖీ చేశారు.

చౌటుప్పల్ : పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో ఏడు పరీక్ష కేంద్రాల్లో 1220 మంది విద్యార్థులకు హాజరు కావాల్సి ఉండగా 5గురు గైర్హాజరయ్యారు. జెడ్పీ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని ఫ్లైయింగ్ స్క్వాడ్ కె.జోసెఫ్ తనిఖీ చేశారు.

ఆలేరురూరల్ : మండలంలోని 3పరీక్ష కేంద్రాల్లో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. 560 మంది విద్యార్థులకు అందరూ పరీక్షకు హాజరయ్యారని ఎంఈఓ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

**పరీక్ష కేంద్రాల పరిశీలన**

రామన్నపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సోమవారం కలెక్టర్ పమేలా సత్పతి తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆమె వెంట డీఈఓ కె.సత్యనారాయణరెడ్డి, చీఫ్ సూపరిండెంట్లు సురేష్‌రెడ్డి, కె. సత్యనారాయణరాజు ఉన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 160 మందికి గాను 159 మంది, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 131మందికి 130మంది, బాలికల ఉన్నత పాఠశాలలో 140 కి 140మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి



భువనగిరిటౌన్ : దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఆలేరురూరల్ : దొడ్డి కొమురయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీర్ల అయిలయ్య

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో దొడ్డి కొమురయ్య జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య చిత్రపటాకి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్లు ఏవీ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అమరవీరుల స్థూపం వద్ద దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బురు బీరుమల్లయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల రాజు, బట్టు రామచంద్రయ్య, కొడారి వెంకటేష్, బండారు రవివర్ధన్, చంద్రస్వామి, ఇటుకల దేవేందర్, కానుగంటి శ్రీశైలం, మహేందర్, చల్లగురుగుల రఘుబాబు, అందె నరేష్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో దొడ్డి కొమురయ్య జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక దొడ్డి కొమురయ్య విగ్రహానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొంద్రాజు వెంకటేశ్వర్లు, నర్సింహులు, సత్తయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణ కేంద్రంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద దొడ్డి కొమురయ్య చిత్రపటానికి ఎంపీపీ చీర శ్రీశైలం, జడ్పీటీసీ తోటకూరి అనురాధ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్యలు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, తెల్జిరి శ్రీశైలం, దాతారుపల్లి ఎంపీటీసీ కాల్నె అయిలయ్య, మున్సిపల్ కౌన్సిలర్ తాళ్ళపల్లి నాగరాజు, పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, పాపట్ల నరహరి, అచ్చయ్య, హేమేందర్‌గౌడ్, శ్రీనివాస్, యాకూబ్, లకాన్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కానుగు కవిత బాలరాజ్ గౌడ్, ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు రేపాక స్వామి, ఎంపీటీసీ రేపాక మానిక, రేగు బాలనర్సయ్య, పాల సంఘం చైర్మన్ కళ్లెపల్లి శ్రీశైలం, మహేష్, ఎడపల్లి స్వామి, చిన్నం మల్లయ్య, బీరయ్య, కిష్టయ్య, సత్తయ్య, ఎడపల్లి మహేష్, శంకర్, రవిచందర్, వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి, ఎంపీటీసీ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, ఎంపీడీఓ రాములు, గుత్త ప్రేంచందర్‌రెడ్డి, నర్రి పావని, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలవ్యాప్తంగా తెలంగాణ రైతు సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్ పెద్దల చక్రపాణి పాల్గొన్నారు.

వలిగొండ : మండలవ్యాప్తంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ నూతి రమేష్, ఎంపీడీఓ గీతా రెడ్డి, తుమ్మల పద్మమ్మ, మోటే నర్సింహ, ఉలిపే మల్లేశం, కందారపు కొమురయ్య, డేగల పాండు, ఉలిపే పాండు, చిలుకూరు సతి రెడ్డి, రాములు, కిష్టయ్య, లింగ స్వామి, బచ్చు శ్రీనివాస్, సాయిని యాదగిరి పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, రేగు సిద్దులు, కాకల్ల ఉపేందర్, జెన్న సిద్దులు, బర్మ శ్రీశైలం, ఉపేందర్, జానకీరాములు, ఎర్రగోకుల జశ్వంత్, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

**కొమురయ్య ఆశయసాధనకు కృషి చేయాలి**

రామన్నపేట : దొడ్డి కొమరయ్య ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీటీసీ గొరిగె నర్సింహ, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జెల్లెల పెంటయ్య అన్నారు. సోమవారం దొడ్డి కొమరయ్య జయంతిని స్థానిక సుభాష్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోటె లక్ష్మన్, ఈతాపుల రాజు, మిర్యాల మల్లేశం, కందుల హన్మంత్, కల్లూరి నగేష్, సిందం లింగయ్య, మోటె రమేష్, గణేష్, రాజు, గొరిగె కృష్ణ, బండ గణేష్, మోటె మధు, మోటె మహేష్, ఎర్ర అంజయ్య, మాల్ల లింగయ్య, జమ్మి నరేష్, కొండ మల్లేష్, నవీన్ పరశురాములు, బీరప్ప, లింగస్వామి, ఉపేందర్, శ్రీకాంత్, క్రాంతి, అనిల్, చరణ్, నవీన్ నర్సింహ పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటయ్య, కమిషనర్ శ్రీకాంత్, కౌన్సిలర్లు కల్యాణ్‌చక్రవర్తి, కోఆప్షన్ సభ్యుడు గనగాని నర్సింహ, మాజీ మార్కెట్ చైర్మన్ మేఘారెడ్డి, మజీద్, శ్రవణ్‌కుమార్, శ్రీకాంత్, మత్స్యగిరి, నర్సింహా చారి, రాంబాబు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపల్ కార్యాలయంతో పాటు కురుమ సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో వేర్వేరుగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు శ్రీధర్‌బాబు, బండమీది మల్లేశం, అరుణ్‌కుమార్, స్వామి, దాసు, బాలరాజు, నర్సింహ, లింగస్వామి, బాలరాజు, చలమందరాజు, స్వామి, అంజిరెడ్డి, సురేందర్‌రెడ్డి, రాజు, పాండు, నర్సింహ, రాజేష్, లింగస్వామి, శివశంకర్, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, ఎంపీడీఓ బండారు యాదగిరి, ఎంపీఓ పద్మావతి, ఏపీఓ రమేష్, టీపీ నిర్మల పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య జయంతిని సోమవారం గొల్ల, కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి తహసీల్దార్ అశోక్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సోము రమేష్, గోపాల్, గణేష్‌యాదవ్, శ్రీశైలం, అక్బర్, ముత్యాలు, ఐలయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**ఆర్థికసాయం అందజేత**

భువనగిరి : మండలంలోని బండసోమారం గ్రామానికి చెందిన మజ్జిగ లక్ష్మి సోమవారం అనారోగ్యంతో మృతి చెందింది. చందుపట్ల పీఏసీఎస్ డివిడెండ్ ఫండ్ నుంచి రూ. 30 వేల ఆర్థికసాయాన్ని ఆ సంఘం అధ్యక్షుడు మందడి లక్ష్మీ నరసింహా రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎలిమినేటి మల్లారెడ్డి, డైరెక్టర్లు సౌజన్య, లక్ష్మీ, మల్లారెడ్డి ఉన్నారు.

**పాడి రైతులకు గడ్డి విత్తనాల పంపిణీ**

తుర్కపల్లి : మండలంలోని వాసాలమర్రి పాల సంఘం ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలోని పాడి రైతులకు గడ్డి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాల సంఘం చైర్మన్ పలుగుల మల్లేశం, సూపర్ వైజర్ బాలకిషన్, శ్యాంసుందర్, శ్రీనివాస్, శ్రీనివాస్, నర్సింహులు, రవి, దేవేందర్, శంకరయ్య, యాదగిరి, బాబు పాల్గొన్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

యాదగిరిగుట్ట రూరల్: దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సీహెచ్ శేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని సాధువెల్లి గ్రామ ప్రజలకు దొంగతనాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

**ఎంపీడీఓకు వినతి**

వలిగొండ : మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీకి రెగ్యూలర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో ఎంపీడీఓ గీతారెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నరసింహ, స్వామి, శ్రీనివాస్, యాదగిరి పాల్గొన్నారు.

**నాలుగో రోజుకు చేరిన రిలే దీక్ష**

ఆలేరురూరల్: ఆలేరు మున్సిపాలిటీలో అసంపూర్తిగా నిలిచిపోయిన రైల్వేగేటు అండర్‌పాస్ నిర్మాణం పూర్తి చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారం నాలుగో రోజుకు చేరుకుంది. దీక్షలో అ బండెల సుభాష్, బీజేపీ ప ట్టణ అధ్యక్షుడు జహంగీర్, రాజు, శ్రీనివాస్, కృష్ణ, రాజశేఖర్‌రెడ్డి, తునికి దశరథ, మలయ్య, సిద్దులు, రమేష్, కిషన్, సందీప్, రాములు, శ్రీనివాస్, వెంకటేష్, మురళి, శ్రీధర్ పాల్గొన్నారు.

**అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన**

బీబీనగర్: మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో క్లబ్ ఫౌండర్ శాంతమూర్తి , ఉపాధ్యాయులు ఉన్నారు.

**తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన**

రాజాపేట : మండలంలోని బొందుగు గ్రామంలోని సర్వే నంబర్ 177లో దళితులకు ఇచ్చిన 15 ఎకరాల భూమిని కాపాడాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట పలువురు దళితులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ రవికుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాములు, రాజు, బాలయ్య, కొత్త మల్లమ్మ, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

**భోజనశాల, వంట గది నిర్మాణ పనులకు శంకుస్థాపన**

రాజాపేట : మండలంలోని రఘునాథపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం విజయ డయోగ్నస్టిక్ సెంటర్ లిమిటెడ్ సహకారంతో నిర్మించనున్న భోజనశాల, వంటగది నిర్మాణ పనులకు సర్పంచ్ శ్రవణ్‌కుమార్, ఉప సర్పంచ్ ప్రవీణ్ గౌడ్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరి వెంకటరమణరెడ్డి , ప్రధానోపాధ్యాయుడు మాధవరెడ్డి, సంతోష్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మురళి, పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

**కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం**

వలిగొండ : మండలంలోని చిత్తాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ అంజిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పీసరి వెంకట్ రెడ్డి,జలోదర్ రెడ్డి ఉదయ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జిబ్లక్‌పల్లి లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం సర్పంచ్ చిన్నలచ్చి లింగస్వామి ప్రా రంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆర్ల లింగస్వామియాదవ్, మాజీ ఎంపీటీసీ జంగారెడ్డి, నర్సింహాచారి, యా దగిరి, గోపాల్‌రావు, నాగమణి పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్‌కు మాతృవియోగం



మృతదేహానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం): మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ మాతృమూర్తి బూడిద బూడిద సత్తమ్మ(80) సోమవారం ఉదయం మృతి చెందారు. వారి స్వగ్రామమైన ఆత్మకూరు(ఎం) మండలం పారుపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, డీఎల్‌డీఏ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, మోటకొండూరు జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, రైతు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, సర్పంచ్ రమేష్‌గౌడ్ తదితరులు మృతదేహంపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

**సీఎం కేసీఆర్ సంతాపం**

మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ మాతృమూర్తి బూడిద సత్తమ్మ మరణం చెందడం పట్ల సీఎం కేసీఆర్ సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలి

గుండాల : సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలని ఎంపీపీ తాండ్ర అమరావతి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిందం వరలక్ష్మి, ఎంపీటీసీ సుశీల, తహసీల్దార్ జి.జ్యోతి, వైద్యాధికారి హైమావతి, డాక్టర్ హేమంత్, ఎంపీడీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.